నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శుక్రవారం 24
మే 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# కాంగ్రెస్ కు ఓట్లు...... ఏ పార్టీ కి తూట్లు

**-కాంగ్రెస్ ఓట్లు కీలకం-గెలవక పోయిన ఓడించే స్థాయి**

**-సర్వేలు చేయిస్తున్న ప్రధాన పార్టీ లు**

**నెల్లూరు ప్రతినిధి, మూరంరెడ్డి సుబ్బారెడ్డి (మేజర్ న్యూస్)** రాష్ట్ర విభజన తరువాత పూర్తి గా కనుమరుగైన కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో తిరిగి పురుడు పోసుకుంది. ప్రస్తుత పరిస్థితు ల్లో తమ గెలుపు అసాధ్యమైన ఏదో ఒక పార్టీ ని ఓడించే స్థాయి కి చేరింది. దీంతో ప్రధాన పక్షాలైన తెలుగుదేశం, వైస్సార్సీపీ పార్టీ లకు ఆందోళన కలిగిస్తున్న పరిస్థితి.

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లో ఎనిమిది అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. వీటిల్లో అన్నీ స్థానాలలో కాంగ్రెస్ పార్టీ పోటీలో లేకపోయినా కోవూరు, ఉదయగిరి, కావలి, నెల్లూరు రూరల్, ఆత్మకూరు నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు బలం గా ఉండటం తెలుగుదేశం పార్టీ, వైస్సార్సీపీ పార్టీ లకు ఇబ్బందులు కలిగే పరిస్థితి వచ్చింది.

**కోవూరు నియోజకవర్గం.......**

కోవూరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ని గా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, వైస్సార్సీపీ అభ్యర్థి గా నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి లు పోటీలో ఉన్నారు. పోటీ మాత్రం వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ల మధ్య ఉంది. పోలింగ్ పూర్తి అయినా తరువాత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి కి కూడా మంచి ఓట్లు పడ్డాయని ప్రచారం జరిగింది. దీంతో కిరణ్ కుమార్ రెడ్డి ఏ పార్టీ ఓట్లు చీల్చి ఉంటాడోనని తెలుగుదేశం, వైస్సార్సీపీ పార్టీ ల అభ్యర్థులు కలవరపడుతున్నారు. కోవూరు నియోజకవర్గం లో కాంగ్రెస్ క్యాడర్ మొత్తం వైస్సార్సీపీ లో చేరి పోయింది. ఇప్పుడు హస్తం గుర్తు పై ప్రేమ తో ఆ పార్టీ నుంచి ఓట్లు చీల్చి ఉంటాయని భావిస్తున్నారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విజయం ఖాయమని సర్వేలు అన్నీ చెబుతున్నాయి. దీనికి తోడు కిరణ్ కుమార్ రెడ్డి వైస్సార్సీపీ ఓట్లు చీల్చి ఉంటే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కి భారీ మెజారిటీ వస్తుందని భావిస్తున్నారు.

**ఉదయగిరి నియోజకవర్గం.......**

ఉదయగిరి నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గా కాకర్ల సురేష్, వైస్సార్సీపీ అభ్యర్థి గా మేకపాటి రాజగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా సోము అనిల్ కుమార్ రెడ్డి లు పోటీలో ఉన్నారు. ప్రధానం గా కాకర్ల సురేష్, మేకపాటి రాజగోపాల్ రెడ్డి ల మధ్యే పోటీ ఉంది. నియోజకవర్గం లో వృద్దులకు హస్తం గుర్తు పై ప్రేమ తో పాటు నియోజకవర్గం లోని కలిగిరి మండలం కు చెందిన సోము అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా ఉండటం వైస్సార్సీపీ కి నష్టం కలిగి స్తుందని చెబుతున్నారు. ఇప్పటికే కలిగిరి మండలం కు చెందిన మెట్టుకూరు చిరంజీవి రెడ్డి వైస్సార్సీపీని వీడి తెలుగు ్దేశం కు మద్దతు పలకడం, అదే మండలం కు చెందిన సోము అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా ఉండటం వైస్సార్సీపీ ని ఆందోళన కు గురి చేస్తుంది.కాంగ్రెస్ కు ఇక్కడ గెలిచే అన్నీ ఓట్లు రాకపోయినా మంచి ఓట్లు పడ్డాయనే చెబుతున్నారు. కాంగ్రెస్ కు పడ్డ ఓట్లు తమ పార్టీ నుంచి చీలవని వైస్సార్సీపీ నుంచే చీలతాయనే ధీమా తో తెలుగుదేశం పార్టీ వ్యక్తం చేస్తుంది. ఓట్లు చీలిక ఎక్కడ తాము కొంప ముంచుతుందోనని భయం వైస్సార్సీపీ నేతలను వెంటాడుతుంది.

**కావలి నియోజకవర్గం.........**

కావలి నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గా కావ్య కృష్ణా రెడ్డి, వైస్సార్సీపీ అభ్యర్థి గా రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా వెనుక బడిన వర్గం కు చెందిన పొదలకూరి కళ్యాణ్ పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కళ్యాణ్ కి మంచి ఓట్లు పడ్డాయనే ప్రచారం జరుగుతుంది. ఇక్కడ పొదలకూరి కళ్యాణ్ ఏ పార్టీ ఓట్లు చీల్చారనే భయం తెలుగుదేశం, వైస్సార్సీపీ పార్టీ లను వెంటాడుతుంది. కావలి నియోజకవర్గం లో కళ్యాణ్ మైనారిటీ, వెనుక బడిన వర్గాల వారి ఓట్లు ఛీల్చితే వైస్సార్సీపీ కి ఎదురుదెబ్బ తప్పదని భావిస్తున్నారు.

**నెల్లూరు రూరల్ నియోజకవర్గం...**

నెల్లూరు రూరల్ నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వైస్సార్సీపీ అభ్యర్థి గా ఆదాల ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా షేక్. ఫయాజ్ లు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఫయాజ్ మైనారిటీ వర్గం కు చెందిన వారు కావడం తో పాటు మైనారిటీ లకు కాంగ్రెస్ పై ఉన్న ప్రేమ తో మైనారిటీ ఓట్లు ఫయాజ్ కు గంప గుత్తు గా పడే అవకాశం ఉంది. ఇదే జరిగి ఉంటే నియోజకవర్గం లో వైస్సార్సీపీ కి మంచి ఎదురు దెబ్బ తగులుతుందనే చెబుతున్నారు. సంప్రదాయం గా వస్తున్న కాంగ్రెస్ పార్టీ కి ఓట్లు ఇప్పుడు ఫయాజ్ కి పడి ఉంటే వైస్సార్సీపీ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి విజయఅవకాశాల పై గండి పడే అవకాశం ఉందని చెబుతున్నారు. వైస్సార్సీపీ ని వదిలి తెలుగుదేశం పార్టీ లో కి వచ్చి పోటీలో ఉన్న కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తనతో పాటు వైస్సార్సీపీ కి చెందిన నేతలను, కార్యకర్తలను తెలుగుదేశం పార్టీలోకి తెచ్చారు. కాంగ్రెస్ పార్టీ భారీగా వైస్సార్సీపీ ఓట్లు చీల్చి ఉంటే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కి భారీ మెజారిటీ తో విజయం తప్పదని విశ్లేషకులు భావిస్తున్నారు.

**ఆత్మకూరు నియోజకవర్గం......**

ఆత్మకూరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గా ఆనం రామనారాయణ రెడ్డి, వైస్సార్సీపీ అభ్యర్థి గా మేకపాటి విక్రమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా చేవూరు శ్రీధర్ రెడ్డి లు పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా ఉన్న చేవూరు శ్రీధర్ రెడ్డి ఎన్నికల ప్రచారం జోరుగా చేయక పోయిన, మధ్యలోనే వదిలేసి ఆత్మకూరు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ కి ఆది నుంచి మంచి పట్టు ఉంది. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ ఛీల్చే ఓట్లు వైస్సార్సీపీ నుంచే వస్తాయని చెబుతున్నారు. దీంతో ఇప్పటికే వలసలతో, అనుభవలేమి తో ఇబ్బందులు పడ్డ మేకపాటి విక్రమ్ రెడ్డి కి ఇది చేదు వార్తే.

**జూన్ నాల్గవ తేదిన తెలుస్తుంది......**

ఎన్నికల ఫలితాలు వెలువడనున్న జూన్ నాల్గవ తేదీన కాంగ్రెస్ కు వచ్చే ఓట్లు ఏ పార్టీ కి తూట్లు పొడిచి ఉంటాయన్న విషయం తెలుసుకోవాలంటే అప్పటి వరకు ఆగాల్సిందే.

## స్ట్రాంగ్ రూములను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్ )** ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను కలెక్టర్ ఎం హరి నారాయణన్, ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ పరిశీలించారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు రోజువారీ తనిఖీల్లో భాగంగా గురువారం కనుపర్తిపాడులోని ప్రియదర్శిని కళాశాలలో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. అలాగే స్ట్రాంగ్ రూములను సిసి టీవీల ద్వారా మానిటరింగ్ చేస్తున్న కంట్రోల్ రూమ్ ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## పెట్రోల్ ,డీజిల్ లను విడివిడిగా బాటిళ్లలో ఇవ్వటం నిషేధం- జిల్లా యస్.పి అరీఫ్ హాఫీజ్



**నెల్లూరు క్రైం, మేజర్ న్యూస్** పెట్రోల్ , డీజిల్ ను విడివిడిగా బాటిల్లలో ఇవ్వడం నిషేధమని జిల్లా ఎస్పీ కె ఆరీఫ్ తెలిపారు. ఉదయగిరి పరిధిలోని పెట్రోల్ బంక్ యజమాని,

మిగతా 2లో

## ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియకు ఏర్పాట్లు

- రాజకీయ పార్టీలు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి
- జూన్ 4వ తేదీ ఉదయం 8 గంటలకు కౌంటింగ్ మొదలు
- ఏజెంట్లు, అభ్యర్థులు ఒక గంట ముందే కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలి
- సెల్ ఫోన్లు అనుమతించబడవు
- కౌంటింగ్ కేంద్రం బయట జడ్పీ స్కూలులో వాహనాల పార్కింగ్
- రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు సహకరించాలి
- జిల్లా ఎన్నికల అధికారి ఎం హరి నారాయణన్

2లో...



## ప్రజలలో ధైర్యం నింపేందుకు కార్డన్ సర్చ్

**- ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ వెల్లడి**

**- 34 బైకులు, 3 ఆటోలు స్వాధీనం**



నెల్లూరు క్రైం ( మేజర్ న్యూస్)సామాన్య ప్రజల్లో ధైర్యం నింపుతూ పోలీస్ వ్యవస్థ పట్ల విశ్వాసం పెంచటానికి కార్డెన్ సర్చ్ ఆపరేషన్ ను నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ కె ఆరీఫ్ హాఫీజ్ పేర్కొన్నారు. తమ సిబ్బంది నిర్వహించిన తనిఖీల్లో సరైన పత్రాలు లేని 34 బైకులు, 3 ఆటోలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. శాంతి భద్రతలను పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అణిచివేత, దొంగతనాల నివారణ, అసాంఘీక శక్తుల

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
శుక్రవారం 24 మే 2024

# నెల్లూరు నియోజకవర్గం

## వేదగిరి పై కోలాహలంగా లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవం:

నెల్లూరు కల్చరల్ (మేజర్ న్యూస్):

శ్రీ







పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా నరసింహకొండ పై వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు గురువారం నాడు రథోత్సవం ప్రత్యేక అలంకరణ లతో అశేష భక్త జన గోవింద నామస్మరణ లతో ప్రధాన అర్చకులు భాస్కరాచార్యులు ఆద్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణ ల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. ఉభయ కర్తలుగా చల్లా రామచంద్ర రెడ్డి –శేషమ్మ , కుమార్తెలు భారతి రెడ్డి,శ్రీకళ ,మాధవి లత వ్యవహరించగ పై పూజ కార్యక్రమాలు లో జిల్లా దేవాదాయ శాఖ అదికారి జె శ్రీనివాసరావు , కార్యనిర్వహణాధికారి వి గిరికృష్ణ , కోవూర్ గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి కృష్ణ ప్రసాద్ ,నవాబ్ పేట గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసులు , అర్చక సిబ్బంది ,దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు. శ్రీ వేంకటేశ్వర నాట్య మండలి గారిచే సత్య హరిశ్చంద్ర వారణాసి సీను ,చెన్నకేశవ నాట్య మండలి వారి భవాని సీను భక్తులను అలరించాయి.అదే విధంగా కూర్మ జయంతి సంధర్భంగా కూర్మ అవతారం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియకు ఏర్పాట్లు

- రాజకీయ పార్టీలు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి
- జూన్ 4వ తేదీ ఉదయం 8 గంటలకు కౌంటింగ్ మొదలు
- ఏజెంట్లు, అభ్యర్థులు ఒక గంట ముందే కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలి
- సెల్ ఫోన్లు అనుమతించబడవు
- కౌంటింగ్ కేంద్రం బయట జడ్పీ స్కూలులో వాహనాల పార్కింగ్
- రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు సహకరించాలి
- జిల్లా ఎన్నికల అధికారి ఎం హరి నారాయణన్

నెల్లూరు (మేజర్ న్యూస్ ) భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని, కౌంటింగ్ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం నెల్లూరు మున్సిపల్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి జూన్ 4వ తేదీ కౌంటింగ్ ప్రక్రియకు చేపడుతున్న ఏర్పాట్లను కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 4వ తేదీ ఉదయం ఎనిమిది గంటలకు కౌంటింగ్ ప్రక్రియ మొదలుకానుందని, రాజకీయ పార్టీల అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు ఒక గంట కంటే ముందుగానే కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలన్నారు. కౌంటింగ్ ఏజెంట్ లేదా అభ్యర్థి సమక్షంలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల సీలు ఓపెన్ చేస్తామని చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించేందుకు నలుగురు కౌంటింగ్ అబ్జర్వర్లను ఎన్నికల సంఘం నియమించిందన్నారు. కౌంటింగ్ కేంద్రంలోనికి సెల్ ఫోన్లు అనుమతించబడవని, సెల్ ఫోన్లను డిపాజిట్ కేంద్రంలో అందజేసి లోనికి రావాలన్నారు. అలాగే కౌంటింగ్ కేంద్రం బయట జిల్లా పరిషత్ హైస్కూల్లో వాహనాల పార్కింగ్ కు ఏర్పాటు చేశామని, అభ్యర్థుల వాహనాలతో పాటు అన్ని వాహనాలను అక్కడి వరకే అనుమతిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలోని 8 నియోజకవర్గాలకు సంబంధించి ఒక్కొక్క అసెంబ్లీ నియోజకవర్గానికి ఓట్ల లెక్కింపునకు 14 ఈవీఎం టేబుళ్లతో పాటు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు మరో రెండు టేబుల్ లు, ఒక ఆర్వో టేబుల్ మొత్తం 17 టేబుల్ లను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. నెల్లూరు పార్లమెంట్ సెగ్మెంట్ కు సంబంధించి 14 ఈవీఎం టేబుల్స్, ఒక ఆర్వో టేబుల్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. నెల్లూరు పార్లమెంట్ కు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు విడిగా జరుగుతుందని, ఇందుకు 14 టేబుల్స్, ఒక ఆర్వో టేబుల్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు ఆరు టేబుల్ లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు. ఒక్కొక్క టేబుల్ దగ్గర కౌంటింగ్ సూపర్వైజర్, ఇద్దరు కౌంటింగ్ అసిస్టెంట్లు, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారన్నారు. జూన్ ఒకటో తేదీ సాయంత్రం ఐదు గంటల్లోగా కౌంటింగ్ ఏజెంట్లకు సంబంధించి ఫామ్ 18 ను ఆర్వోలకు అందించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలులో ఉంటుందని, ఎన్నికల సంఘం నిబంధనలను తప్పకుండా పాటించాలని చెప్పారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులను ప్రతిరోజు స్ట్రాంగ్ రూములను పరిశీలించేలా స్ట్రాంగ్ రూమ్ బయట సీసీటీవీలు ఏర్పాటు చేసి టెంటు వేశామని, ఈ అవకాశాన్ని అభ్యర్థులు, ప్రతినిధులు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు ఉదయం 11 గంటలకు, మధ్యాహ్నం మూడు గంటలకు, రాత్రి 7 గంటలకు స్ట్రాంగ్ రూమ్ లకు వేసి ఉన్న సీల్ ను పరిశీలించుకోవచ్చని కలెక్టర్ చెప్పారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు జిల్లాలో కౌంటింగ్ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు.

ఈ సమావేశంలో డిఆర్ఓ లవన్న, వైయస్సార్సీపి ప్రతినిధి సుబ్బారావు, టిడిపి నుంచి సురేంద్రబాబు, బిజెపి నుంచి శ్రీనివాస్, సిపిఎం నుంచి అజయ్, కాంగ్రెస్ నుంచి బాల సుధాకర్, బీఎస్పీ నుంచి శ్రీరామ్, ఆప్ నుంచి ధరణి కుమార్ ప్రతినిధులుగా పాల్గొన్నారు.లను కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. అలాగే స్ట్రాంగ్ రూములను సిసి టీవీల ద్వారా మానిటరింగ్ చేస్తున్న కంట్రోల్ రూమ్ ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## పెట్రోల్ ,డీజిల్ లను విడివిడిగా బాటిళ్లలో ఇవ్వటం నిషేధం

### జిల్లా యస్.పి అరీఫ్ హాఫీజ్

అమ్మిన వ్యక్తి, తరలించిన బండగానిపల్లికి చెందిన వ్యక్తులపై కేసు నమోదు చేసామన్నారు. ఎలక్షన్ కమిషన్ వారి నియమావళి ప్రకారం పెట్రోల్ విడిగా అమ్మితే పెట్రోల్ బంకులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లూజు పెట్రోల్ విక్రయాలు చేయకుండా సంబంధిత యజమానులకు నోటీసులు జారీ చేయడం జరిగిందని, ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేవరకు ఎన్నికల నిబంధనలు తప్పక పాటించాలన్నారు.

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

## ప్రజలలో ధైర్యం నింపేందుకు కార్డన్ సర్చ్

ఏరివేతే కార్డన్ సర్చ్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు.నెల్లూరు నగరంలోని సంతపేట తో పాటు జలదంకి, ఉదయగిరి, దుత్తలూరు, కందుకూరు రూరల్, టి పి గూడూరు, కలిగిరి, వి కె పాడు, ఎస్ ఆర్ పురం, కొడవలూరు, వింజమూరు పరిధిలలో కార్డన్ సర్చ్ నిర్వహించమన్నారు ఈ తనిఖీలు వారి వారి పరిధిలోని సంబంధిత డీఎస్పీ లు, సిఐ లు, ఎస్ఐ లు, స్పెషల్ పార్టీలతో జరిగా యన్నారు. పరారీలో ఉన్న నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం, చోరీ సొత్తు, అనుమానంగా ఉన్న రికార్డులు లేని అన్నీ వస్తువులు, వాహనాలు, అక్రమ మద్యం, ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలు వాటివి గుర్తించి స్వాధీన పరుచుకోవడం ముఖ్య ఉద్దేశమన్నారు.ముఖ్యంగా ప్రత్యేక కార్యాచరణ ద్వారా జిల్లాలో హింసాత్మక చర్యలు అరికట్టుటకు ప్రణాళికలు రూపొందించామన్నారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు, ఉపేక్షించేది లేదని ఎస్పీ హెచ్చరించారు.

ప్రతి ఇంటిని ఇంటిని తనిఖీ చేయడంతో పాటు అనుమానిత వ్యక్తుల సంచరిస్తుంటే సమీపంలోని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే దొంగతనాలను నివారించేందుకు పగలు ,రాత్రి గస్తీలను ముమ్మరం చేయడం జరుగుతుందన్నారు. సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపద్యంలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు, సీఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## దోపిడి జరిగిన ఇంట్లో క్లూ స్టీమ్ పరిశీలన



ఉదయగిరి మేజర్ న్యూస్. ఉదయగిరిపట్టణంలోని బాలాజీనగర్లో నివాసం పుంటున్న రేకలగుంట. పోలయ్య ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులచోరికి పాల్పడిన సంఘటన బుధవారం రాత్రి ఆలస్యంగా వెలుగు లోకి వచ్చిన విషయం పాఠకులకు విధితమే. ఈనే పద్యంలో బాధితుని ఫిర్యాదుమేరకు స్థానిక పోలీసులు కేసునమోదుచేశారు. ఈతరుణంలో గురువారం క్లూస్టీమ్ చోరిజరిగిన ఇంటికి చేరు కున్నారు. సంఘటన జరిగిన ప్రదేశంలో వేలిముద్రలు సేకరించారు. చోరిజరిగిన తిరు, పోయిన వస్తువుల గురించి వివరాలను అడిగితెలుసుకున్నారు. ఇంట్లో ఎవ్వరులేని విషయం తెలుసుకున్న వ్యక్తులు ఈచోరికి పాల్పడిపుంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈకార్య క్రమంలో క్లూస్ టీమ్ ఎస్సైలుబి. సునీల్, వినయ్, సిబ్బంది పాల్గొన్నారు.

## 200ఎకరాల్లో పండ్లతోటల పెంపకం లక్ష్యం



ఉదయగిరిమేజర్ న్యూస్. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉదయగిరి మండలంలో 200ఎక రాల్లో పండ్లతోటలపెంకం లక్ష్యంగా నిర్ణయించామని ఉపాధిహామీ ఉదయగిరిక్లస్టర్ ఏపీడీ గాయత్రిదేవి. పేర్కొన్నారు. ఆమె గురువారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో ఉపాది సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈమేరకు క్షేత్ర స్థాయిలో ఈసీ, ఏపీవో, ఎఫ్ఎలు ప్రణాళికలు రూపొందించాలన్నారు. గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీలకు ఉపాది పనులు కల్పించాలన్నారు. పనుల్లో కూలీలశాతం పెంచాలన్నారు. వేసవి దృష్ట్యా ప్రభుత్వం నిర్దేశించిన రూ.300 కూలినగదు ప్రతి ఉపాధికూలికి గిట్టు బాటుకలిగేలా కొలత లప్రకారం పనులు కేటాయించాలన్నారు. ప్రజలకు ఉపయోగపడే పనులను చేపట్టాలన్నారు. కూలీలు ఉదయం 6 నుండి మద్యాహ్నం 11గంటలవరకు పనులు చేయాలన్నారు. ఈసమా వేశం లో ఎంపీడీవో డీ.ఈశ్వరమ్మ, ఏపీవో బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# కోవూరు నియోజకవర్గం

## ఆదాలకు ఎన్నికల ప్రచారం చేయడంపై హెడ్ కానిస్టేబుల్ పై సస్పెన్షన్ వేటు

**నెల్లూరు (మేజర్ న్యూస్ )**.. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ గా ఉన్న మధుసూదన్ రావు తన సతీమణి కార్పొరేటర్ కొవాకొల్లు విజయలక్ష్మితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారని నెల్లూరు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ తో పాటు ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేయడంతో వారు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించి పలు ఫోటోలను, సాక్షాలను ఎన్నికల అధికారులకు టిడిపి నేతలు, ఫిర్యాదు చేసిన వ్యక్తులు సమర్పించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పూర్తిస్థాయిలో మధుసూదన్ రావు ఉల్లంఘించారని ఫిర్యాదు చేశారు.సాక్షాలను పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరం ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ గా ఉన్న మధుసూదన్ రావు పై సస్పెన్షన్ వేటు వేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు



**నెల్లూరు ( మేజర్ న్యూస్)**నెల్లూరు నగర పరిధిలోని 33/11 ఏ.కె.నగర్ సబ్ స్టేషన్ లోని 11 కె.వి. చంద్రమౌళి నగర్ ఫీడర్ నందు చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా శుక్రవారం సావిత్రి నగర్, గాయత్రి నగర్, వేదయపాలెం తదితర ప్రాంతాలలో ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 12:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సోమశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని,అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు

**ఉస్మాన్ సాహెబ్ పేట శివాలయం రథోత్సవం కారణంగా విద్యుత్ అంతరాయం**

నెల్లూరు నగరం రామ్మూర్తి నగర్ సబ్ డివిజన్ పరిధిలో ఉస్మాన్ సాహెబ్ పేట శివాలయం రథోత్సవం కారణంగా రేబాల హాస్పిటల్ సబ్ స్టేషన్ పరిధిలో ఉస్మాన్ సాహెబ్ పేట, రేబాల వీధి, ప్రకాష్ నగర్, ఎన్ డీఆర్ లేఔట్, స్టోన్ హౌస్ పేట మెయిన్ రోడ్డు తదితర ప్రాంతాలలో ఉదయం 08.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ అధికారులు కోరారు

## సుందరీకరణ పనులను పరిశీలించిన కమిషనర్ వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్.,



**నెల్లూరు కార్పొరేషన్ (మేజర్ న్యూస్)**నగర సుందరీకరణ పనుల్లో భాగంగా స్థానిక ముత్తుకూరు రోడ్డు కూడలి సర్వేపల్లి కాలువ కట్టపైన నూతనంగా నిర్మిస్తున్న సూర్య నమస్కారాల వాకింగ్ ట్రాక్ పనులను నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్., జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ ఐ.ఏ.యస్. తో కలిసి గురువారం పరిశీలించారు. కార్పొరేషన్ నిధులను వెచ్చించి సూర్య నమస్కారాల ఆసనాల విగ్రహాలను, ఇతర నిర్మాణ పనులను చేపట్టనున్నారు. సుందరీకరణ పనులను ప్రణాళికాబద్ధంగా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు సంజయ్, ముజాహిదీన్, ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఓట్లు లెక్కింపు ఎలా చేస్తారు....?

### - రౌండ్ లను ఎలా నిర్ణయిస్తారు

**బుచ్చిరెడ్డి పాలెం (మేజర్ న్యూస్ )** పోలింగ్ ముగిసిన తర్వాత.. అధికారులు ఓట్ల లెక్కింపులో ప్రతీ అంశాన్ని చాలా జాగ్రత్తగా పరిశీలిస్తారు. ఎన్నికల సంఘం నిబంధన మేరకు ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు షురూ అవుతుంది. కానీ దీనికోసం ముందునుంచే కసరత్తు జరుగుతుంది. లెక్కింపునకు 4 గంటలకు ముందు అధికారులు తమ పనుల్లో నిమగ్నమవుతారు. సిబ్బంది తమకు కేటాయించిన లెక్కింపు కేంద్రాలకు ఉదయం 4 గంటలకు వెళ్లాలి. 5 గంటలకు వారికి లెక్కింపు చేయాల్సిన టేబుల్స్ చూపిస్తారు. సంబంధిత నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సిబ్బందితో ప్రమాణం కూడా చేయిస్తారు. లెక్కింపులో గోప్యత పాటిస్తామని వారు చెబుతారు. 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు మ్మొదలవుతుంది. గం. 8.30ల వరకూ ఇది కంటిన్యూ అవుతుంది. పోస్టల్ ఓట్లు ఎక్కువ ఉండి సమయం పడితే ఆ లెక్కింపు కొనసాగిస్తూనే ఈవీఎంల ఓట్ల లెక్కింపు కూడా చేస్తారు. ఒక నిమిషానికి 3 పోస్టల్ బ్యాలెట్‌లు లెక్కిస్తారని అంచనాగా ఉంది.

**రౌండ్లను ఎలా నిర్ణయిస్తారు..?**

నియోజకవర్గాల్లో పోలింగ్ కేంద్రాలను, వాటి పరిధిలో పోలైన ఓట్లు ప్రాతిపాదికన ఎన్ని రౌండ్‌లు కావాలో నిర్ణయం తీసుకుంటారు. ఒక్కో రౌండ్‌కు 30 నిమిషాల సమయం వరకూ పడుతుంది. 14-15 టేబుళ్లపై లెక్కింపు చేస్తారు. ఒకసారి మొత్తం టేబుళ్లపై ఉన్న %జుఎవీ%ల లెక్కింపు పూర్తయితే ఒక రౌండ్ పూర్తయినట్టుగా నిర్ధారిస్తారు. ఈవీఎంల లెక్కింపు పూర్తయిన అనంతరం వీవీప్యాట్‌ల స్లిప్పుల లెక్కింపు చేస్తారు. నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల నెంబర్స్ ను చీటీలపై రాసి లాటరీ తీస్తారు. ఏయే వీవీ ప్యాట్ స్లిప్పులు లెక్కించాలో లాటరీ ద్వారా నిర్ణయం తీసుకుంటారు.ఈ లెక్కింపులో ఈవీఎంల లెక్కింపులో వచ్చిన ఒట్లు VVPATల స్లిప్‌ల ఓట్లను చూస్తారు. ఏదైనా వ్యత్యాసం ఉంటే మళ్లీ స్లిప్పులను రెండోసారి లెక్కపెడతారు. ఇలా మూడు సార్లు చేస్తారు. అప్పటికీ తేడా




వస్తే స్లిప్పులలోని లెక్కనే పరిగణనలోకి వెళ్తుంది. అయితే ఇక్కడ గమనించాల్సింది ఏంటంటే.. ఈవీఎంల లెక్కింపుతో అనధికారికంగా ఎవరికి ఎన్ని ఓట్లు వచ్చాయో అర్థమవుతుంది. కానీ వీవీప్యాట్ స్లిప్పుల లెక్కింపు పూర్తయ్యే దాకా అధికారికంగా ప్రకటించడం అనేది ఉండదు.ఎన్నికల్లో ఒక రౌండ్ ఫలితాలు ఈసీ అధికారికంగా ప్రకటించాలంటే 30 నుంచి 45 నిమిషాల సమయం పడుతుంది. రౌండ్ పూర్తి అయిన తర్వాత అన్ని పార్టీలు, స్వతంత్ర అభ్యర్థుల కౌంటింగ్ ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలి. మైక్రో అబ్జార్వర్, కేంద్ర ఎన్నికల పరిశీలకుల సంతకాలు చేయాలి. ఆ తర్వాత ఏవైనా ఈవీఎంలలోని ఓట్లను ఎన్నికల పరిశీలకుడు ఫలితాల రికార్డులతో పరిశీలిస్తారు. ఈవీఎంలలో వచ్చిన ఓట్లు, వీవీ ప్యాట్లలో వచ్చిన ఓట్లు సరిపోవాలి. ఆ తర్వాత ఏజెంట్లు ఎవరికి అభ్యంతరం లేదని చెప్పిన తర్వాత ఆర్వో రౌండ్ ఫలితాలు అధికారికంగా ప్రకటిస్తారు. ఈ ప్రక్రియలో ఏదైనా అభ్యంతరం ఉంటే ఓట్ల లెక్కింపు చాలా ఆలస్యం అవుతుంది.ఒకో ఇవిఎం లో వెయ్యి నుంచి 1200 ఓటు ఉంటుంది..రౌండ్ కి 14టేబుల్స్ మీద..అంటే 14000 లు నుంచి 15000 లలో ఓట్లు తెలుస్తాయి.

# వైభవంగా శ్రీవారి తిరుకళ్యాణం





**రాపూరు (మేజర్ న్యూస్ )** జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రంలో జరుగుతున్న శ్రీ పెనుశిల లక్ష్మీ నృరిసింహ స్వామి బ్రహూత్సవాలలో భాగంగా ఐదవరోజు ఉదయం హెూమశాలలో విశేషహెూమాలను నిర్వహించిన, అనంతరం శ్రీ పెనుశిల లక్ష్మీ నృరిసింహ స్వామి, ఆదిలక్ష్మి, చంచులక్ష్మీ ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో కొలువుదీర్చి వివిధ రకాల పుష్పాలు, బంగారు ఆభరణాలు, పట్టు వస్త్రాలతో అలంకరించి వేదపండితుల మంత్రోచ్చారణ, మంగళ వాయిద్యాల నడుమ శ్రీవారి తిరు కల్యాణాన్ని కమనీయంగా నిర్వహించారు. సాయంత్రం అలంకారమండపంలో శ్రీ పెనుశిల లక్ష్మీ నృరిసింహ స్వామిని, ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి ఉత్సవమూర్తులను రథంపై కొలువుదీర్చి కన్నుల పండుగగా అలంకరించి రథోత్సవం చేశారు. అదేవిధంగా రాత్రి శ్రీవారి అలంకార మండపంలో శ్రీ పెనుశిల లక్ష్మీ నృరిసింహ స్వామిని, ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్లను బంగారు గజవాహనం పై కొలువుదీర్చి వివిధ రకాల పుష్పాలు, బంగారు ఆభరణాలు, పట్టువస్త్రాలతో అలంకరించి గజవాహనసేవ, అనంతరం కోన తిరుమాడ వీధులలో క్షేత్రోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. రాత్రీ శ్రీవార్లకు ఏకాంతసేవ శాస్త్రోక్తంగా నిర్వహించారు.

**పెంచలకోనలో నేడు....**

ఉదయం వసంతోత్సవం, చక్రస్నానం, మూలమూర్తులకు అభిషేకం, సాయంత్రం తెప్పోత్సవం, రాత్రి అశ్వ వాహన సేవ, ధ్వజఅవరోహణం తదితర కార్యక్రమాలు జరగనున్నాయి.

# కౌంటింగ్ ఏర్పాట్లు పర్యవేక్షించిన జిల్లా కమిటీ సభ్యుల బృందం

**నెల్లూరు కార్పొరేషన్( మేజర్ న్యూస్)**ఎన్నికల సంఘం సూచనల మేరకు, జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ అదేశముల మేరకు సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో చివరి ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని కమిటీ అధ్యక్షుడు /117 - నెల్లూరు సిటీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్., జిల్లా కౌంటింగ్ కమిటీ సభ్యులకు సూచించారు. స్థానిక కనుపర్తిపాడులోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న ముందస్తు ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ ఐ.ఏ.యస్. తో కలిసి రిటర్నింగ్ అధికారి/కమిటీ అధ్యక్షుడు నేతృత్వంలోని కమిటీ సభ్యులంతా గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆర్.ఓ మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలనూ తీసుకోవాలని సూచించారు.

కౌంటింగ్ హాళ్లలో చైర్లు, టేబుళ్ల ఏర్పాటు, ఇంటర్నెట్, కేబుల్స్, లాప్ టాప్స్, ప్రింటర్లు, స్కానర్లు, సిసి కెమెరాలు వంటి సాంకేతిక పరికరాలు, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, లైట్లు, తదితర మౌలిక సౌకర్యాలను కల్పించాలని సూచించారు. ప్రాంగణంలో తాగునీటి వసతి, పారిశుధ్య నిర్వహణ, బారికేడ్ల ఏర్పాటు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆర్.ఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్.డి.ఓ,మలోలా, అడిషనల్ ఎస్పీ, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ. సంపత్ కుమార్, ఈ.ఈ చంద్రయ్య, నెల్లూరు రూరల్ తహశీల్దార్, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపయోగంగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు








## పట్టించుకోని అధికారులు

**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ప్రభుత్వ ధనాన్ని లక్షలు వెచ్చించి పంచాయతీలలో నిర్మించిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు నిరుపయోగంగా గా మారి శిథిలావస్థకు చేరి అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా తయారై దర్శనమిస్తున్నాయి ఏఎస్ పేట మండలంలోని 19 పంచాయితీలకు ఒక్కొక్కటి చొప్పున చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు ప్రభుత్వం మంజూరు చేసింది అయితే మండలంలోని అన్ని పంచాయతీలలో షెడ్డు తొట్టెలు ఒక గది కంపోస్ట్ పిట్స్ నిర్మాణం కొరకు ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా ఒక్కొక్క షెడ్డు కు సుమారు 5 లక్షల నుండి ఆరు లక్షల రూపాయలు వెచ్చించి నిర్మాణాలు చేపట్టేందుకు నిధులు మంజూరు చేశారు అయితే మండలంలోని 15 పంచాయతీలలో మాత్రమే సంపద నుండి చెత్త తయారీ కేంద్రాలు గ్రామానికి చివరన ఏర్పాటు చేయడం జరిగింది అలాగే అక్బరాబాదు కుప్పురుపాడు పంచాయతీలలో వివిధ దశల్లో నిర్మాణ పనులు ఉన్నాయి వేల్పులగుంట పందిపాడు గుంపర్లపాడు గ్రామాల్లో నేటికీ నిర్మాణ పనులు ప్రారంభించలేదు అలాగే పంచాయతీలలో పూర్తిచేసిన షెడ్లను పంచాయతీ పాలన అధికారులు ఉపయోగం లోకి తీసుకురాలేదని విమర్శలు వినవస్తున్నాయి గ్రామాల్లో ఉన్న చెత్తను తరలించేందుకు స్వచ్ఛభారత్ ద్వారా ఒక్కొక్క పంచాయతీకి రిక్షాలు ట్రక్కుఆటో ట్రాక్టరు సమకూర్చడమే కాక గ్రీన్ అంబాసిడర్ల ను సైతం నియమించడం జరిగింది. అయితే పంచాయితీ పాలకవర్గం గ్రీన్ అంబాసిడర్లకు జీతాలు సక్రమంగా ఇవ్వకపోవడంతో పనులు చేయడం మానేశారు అయితే ప్రభుత్వం అందజేసిన రిక్షాలు ఇతర సామాగ్రి మూలన పడి శిథిలావస్థకు చేరుకున్నాయి కొన్ని పంచాయతీలలో గ్రామంలో సేకరించిన చెత్తను పారిశుద్ధ్య కార్మికులు గ్రామానికి చివరలో ఏర్పాటుచేసిన షెడ్లలో వేయకుండా రోడ్డుకు ఇరువైపులా చెత్తను వేస్తున్నారు దాంతో ప్రజలు రోగాల బారిన పడి అవస్థలు ఎదుర్కొంటున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెత్త నుండి సంపద తయారీ కేంద్రా లను ఉపయోగంలోకి తీసుకువచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆయా గ్రామ ప్రజలు కోరుతున్నారు

## ఉప్పలపాడులో లక్ష్మి నరసింహా స్వామి కళ్యాణం



**అనంతసాగరం (మేజర్ న్యూస్)**అనంతసాగారం మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో వెలిసి ఉన్న శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సామెత లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణాన్ని గురువారం ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని పరిమర్ల పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజాలు చేశారు. పెంచలకోనలో జరుగుతున్న మహెూత్సవాల్లో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి అమ్మవార్ల కళ్యాణాన్ని తిలకించేందుకు చుట్టూ పక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఉభయకర్తలుగా ఊరిబిండి ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి దంపతులు వ్యవహరించారు. మధ్యాహ్నం భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు రెడ్డి, మహేష్ రెడ్డి , నరసింహ రెడ్డి, సుబ్బా రెడ్డి, రవి చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు త్వరలో నోటు పుస్తకాల పంపిణీ



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు విద్యా కానుకకు సంబంధించి నోట్ బుక్స్ ప్రభుత్వం నుంచి రావడం జరిగింది. ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు మొత్తం 18 వేల నోట్ బుక్స్ వచ్చాయని ఎంఈఓ లు కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డిలు తెలిపారు. ఈ పుస్తకాలను మండల కేంద్రమైన అనంతసాగరంలోని విద్యా వనరుల కేంద్రంలో భద్రపరచామని అన్నారు. జూన్ 4వ తేదీ కల్లా అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేస్తామని తెలిపారు. ఇతర సబ్జెక్టుల వారీగా పాఠ్యపుస్తకాలు పాఠశాల పున ప్రారంభం కల్లా అందించడం జరుగుతుందని వారు తెలిపారు.

## భూసారపరీక్షల పై అవగాహనా సదస్సు



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు మండలం వాసిలి, మున్సిపల్ పరిధిలోని వెంకట్రావుపల్లి ఆర్ బి కె ల పరిధిలో వ్యవసాయాధికారులు భూసారపరీక్షల గురించి అవగాహనా సదస్సు నిర్వహించారు. స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకులు వి. దేవసేనమ్మ మాట్లాడుతూ నేల ఆరోగ్యం, భూసార పరిరక్షణ గురించి రైతులకు అవగాహన కల్పించారు. రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ, జీవన ఎరువుల వాడకం పెంపొందించాలని రైతులకు సూచించారు. విచక్షణా రహితంగా రసాయనిక ఎరువులు వాడకుండా పేడ ఎరువు, కోళ్లు, వానపాముల ఎరువులతో పాటు జీవన ఎరువులైన పి ఎస్ బి, అజస్పైరిల్లం వాడకం వలన భూసారం పెంపొందించవచ్చని దేవసేనమ్మ పేర్కొన్నారు. మండల వ్యవసాయాధికారి కె. కిషోర్ బాబు మాట్లాడుతూ నెలలో సేంద్రియ కర్బనం పెంపొందించేందుకు ప్రభుత్వం 50శాతం సబ్సిడీతో పచ్చి రొట్ట పైర్లయిన జీలుగ, జనుము, పిల్లిపెసర విత్తనాలు అందిస్తుందన్నారు. సబ్సిడీ పోను కె జి జనుములు 44రూపాయలకు, పిల్లి పెసలు 67రూపాయలకు ఆర్ బి కె ల ద్వారా అందిస్తుందని ఆయన తెలిపారు. రైతులు తమ ఆధార్, పొలం పాసుబుక్ ల జెరాక్స్ కాపీలతో రైతు భరోసా కేంద్రాల్లో సంప్రతించాలని కిషోర్ బాబు పేర్కొన్నారు. ఈ సదస్సులో ఎం పి ఈ వో ఇంద్రాణి, వి ఏ ఏ ఈశ్వరయ్య, రైతులు పాల్గొన్నారు.

## హై లెవల్ కెనాల్ అవగాహనా కరపత్రం

**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** సోమశిల హై లెవెల్ కెనాల్ గురించి రైతులకు అవగాహన కల్పించేలా రైతుసంఘ ప్రతినిధులు ఒక కరపత్రం రూపొందించారు. ఈ కెనాల్ ప్రారంభించి 11 సంవత్సరాలు అయింది. ఆత్మకూరు ఉదయగిరి నియోజకవర్గాలలో 90 వేల ఎకరాలకు సాగునీరు రెండు లక్షల 50 వేల మందికి త్రాగునీరు అందించే ఈ పథకం నిరాదరణకు గురి అయి 60 శాతం మాత్రమే పథకం యొక్క ఫలితాలు ప్రజలకు అందని పరిస్థితి ఏర్పడి ఉంది. పూర్తిగా మెట్ట ప్రాంతవాసుల కొరకు రూపకల్పన చేయబడ్డ ఈ ఆనం సంజీవరెడ్డి హై లెవెల్ కెనాల్ త్వరగా పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నెల్లూరు జిల్లా కమిటీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల చేత రాబోయే ఐదు సంవత్సరాలలో అయినా పూర్తి చేసే విధంగా వాగ్దానం తీసుకోవాలని కరపత్రం వేశారు. ఈ కరపత్రాన్ని గతనెల 26వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఆత్మకూరు పట్టణంలోని చెర్లో రమణ రెడ్డి భవన్ సిపిఎం పార్టీ కార్యాలయ ఆవరణలో ఆవిష్కరణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలివెంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. అయితే ఎలాంటి స్పందన అభ్యర్థుల నుండి లభించిన దాఖలాలు కానరావడం లేదు.

# ఆత్మకూరు నియోజకవర్గం

## నేల ఆరోగ్యం పై అవగాహన సదస్సు



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఏఎస్పేట మండలంలోని జమ్మవరం గుంపర్లపాడు గ్రామాల్లో నేల ఆరోగ్యం పరిరక్షణ పై అవగాహన సదస్సును జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు జి లక్ష్మీ మాధవి మాట్లాడుతూ వేసవి దుక్కులు సేంద్రియ పచ్చిరొట్ట ఎరువుల ఉపయోగములు జీవన ఎరువుల ఆవశ్యకత నానో యూరియా నానో డిఏపి ఎరువులతో లాభములను రైతులకు వివరించారు ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వి దేవసేనమ్మ ఏఎస్పేట వ్యవసాయ అధికారిని పి రజిని ఏ ఈ ఓ చిరంజీవి వి ఏ ఏ ఎం శ్రీనాథ్ రైతులు పాల్గొన్నారు

## సర్కిల్ పరిధిలో పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉంది:సిఐ రవి నాయక్



**సంగం..మేజర్ న్యూస్** చట్టాన్ని ఎవరు అతిక్రమించిన కఠిన చర్యలు తీసుకుంటాం: సీఐ రవి నాయక్ కౌంటింగ్ రోజున ర్యాలీలు,సభలు,సమావేశాలకు అనుమతిలేదు: సీఐ రవి నాయక్కౌంటింగ్ రోజున బాణా సంచాలు కాల్చిన,విక్రయించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం: సీఐ రవి నాయక్144 సెక్షన్ అమల్లో ఉన్నందున నాయకులు ,ప్రజలు పోలీస్ లకు సహకరించాలి: సీఐ రవి నాయక్

## శ్రీ బాల చౌడేశ్వరి దేవి జ్యోతి మహెూత్సవము



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** మండల కేంద్రమైన ఏఎస్ పేటలో వెలిసి ఉన్న శ్రీ బాల చౌడేశ్వరి అమ్మవారి జ్యోతి మహెూత్సవ కార్యక్రమం గురువారం రాత్రినుంచి శుక్రవారం మధ్యాహ్నం వరకు,23,24 తేదీలలో వైభవంగా నిర్వహించనున్నారు. మూడేళ్లకోసారి జరిగే ఈ ఉత్సవాలు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. శుక్రవారం తెల్లవారుజామున జ్యోతులు విన్యాసాలు, ప్రత్యేక తొగట వీర క్షత్రియుల విన్యాసాలు, నిర్వహిస్తారు. వేలాదిమంది చేనేత కార్మికులు వారి బంధువులు స్నేహితులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. భక్తిశ్రద్ధలతో జ్యోతి మహెూత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తారు ఈ సందర్భంగా విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా శ్రీ బాల చౌడేశ్వరి దేవి ఆలయాన్ని అలంకరించారు అలాగే గ్రామంలోని పలు సెంటర్లలో ఇళ్లకు ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు

# ఉదయగిరి నియోజకవర్గం

## గరుడ వాహనంపై ఊరేగిన కోదండరాముడు



**వింజమూరు మేజర్ న్యూస్**కలిగిరి మండలం గంగిరెడ్డి పాలెం గ్రామంలో గురువారం గరుడ వాహనంపై కోదండరాముడు ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు ఉదయాన్నే స్వామివారికి ప్రత్యేక అభిషేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు సాయంత్రం స్వామివారిని ప్రత్యేక పూజ కార్యక్రమాలు అనంతరం సర్వాంగ సుందరంగా సుగంధ పుష్ప పరిమళ మాలలతో అలంకరించి సర్వాలంకరణ భూషినిగా అలంకరించి పల్లకిపై అధిష్టింపజేశారు అర్చకులు స్వామివారి కథా శ్రవణాన్ని వినిపింపజేశారు భక్తులు అధికంగా మహిళా భక్తులు హాజరై స్వామివారిని కనులారా తిలకించారు స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించి పునీతులయ్యారు రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ప్రదర్శించిన కోలాటం ప్రేక్షకులను ఆకట్టుకుంది ముఖ్యంగా మహిళలు కోలాట ప్రదర్శన చేయడం అలరించింది ఈ కార్యక్రమాలను ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు

## కనుమరుగవుతున్న గంగిరెద్దులు



**వింజమూరు మేజర్ న్యూస్.**ఒకప్పుడు పండుగ సమయాల్లో వచ్చినట్లయితే అనేకమంది కళాకారులు తమతమ వేషాలతో భిక్షాటన కై బయలుదేరేవారు కానీ నేడు ఆ పరిస్థితి లేకుండా కనుమరుగవుతోంది ఎప్పుడో సంక్రాంతి సమయంలో అరకొరగా యాచకులు వచ్చేవారు దీక్ష తీసుకుని వెళ్ళి పోతూ ఉంటారు అయితే గతంలో గంటల సాహెబు కాటిపాపలు హరిదాసులు రకరకాలైన వ్యక్తులు తారసపడే వారు ఇప్పుడు ఆ సంక్రాంతి సమయంలో రెండు మూడు రోజులు మాత్రం హరిదాసులు హరినామ సంకీర్తనతో కనిపిస్తున్నారు మిగిలి అటువంటి వారు చూడడానికి కనిపించడం లేదని  కాగా ముఖ్యంగా సంక్రాంతి సమయాలలో గాని ఇతర పండుగ సమయంలో గంగిరెద్దులవారు రాముడు సీత అనే గంగిరెద్దులను తీసుకొనివచ్చి గ్రామం మధ్యలో ఆట ఆడించే డబ్బు సంపాదించుకునే వారు అందులో వినోదం పంచిపెట్టేవారు కానీ ఆ గంగిరెద్దుల వేడుకలు కనుమరుగై పోయాయ చూడడానికి మచ్చుకైనా కనిపించ నత దూరం గా వెళ్ళిపోయాయి ఎప్పుడు పొట్టకూటి కోసం అప్పుడప్పుడు ఒక గంగిరెద్దును  తీసుకొని బజారు వెంట తిరుగుతూ భిక్షాటన చేస్తున్నారు ఏది ఏమైనప్పటికీ కీ పాత రోజులలో ఉన్న కళలు కళాకారులు గాని నేడు లేకపోవడం ఆలోచించాల్సిన విషయమే.

# వేసవి వేళ సేద తీర్చే కర్బూజ



**వింజమూరు మేజర్ న్యూస్** ప్రస్తుతం రోజురోజుకు వేసవి తాపం తీవ్రమవుతుంది ఈ వేసవి తాపాన్ని తట్టుకునేందుకు ప్రజలు శీతల పానీయాల వైపు మోగ్గు చూపుతున్నారు ఎంతటి శీతల పానీయం అయినా ఆ కొంచెం సేపు మాత్రమే ఉపశమనాన్ని కలిగించే తరువాత ఎలా పరిస్థితిగానే ఉంటుంది అదేవిధంగా రకరకాల పండ్లు మార్కెట్లోకి వస్తున్నాయి కీరదోస నా టు కర పుచ్చ కర్బూజ కాయలు రావడంతో ప్రజలు ఎంతో ఇష్టంగా వాటిని కొనుగోలు చేసి  తీసుకెళు న్నారు అందరూ అక్కడే మొక్కలు చేయించుకుని ఆరగిస్తున్నారు వివిధ పనులపై వచ్చే ప్రజలు తిరిగి వెళ్ళే సమయంలో ఎండ తీవ్రత కావడంతో తీవ్ర అసౌకర్యానికి గురి అవుతూ వెళ్తున్నారు ఈ కర్బుజా కాయలు సైజును బట్టి ధరలను నిర్ణయించి కేజీ 20 నుంచి అమ్మకాలు సాగిస్తున్నారు ఈ వేసవి ఎక్కువ కావడంతో పిల్లలు వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు దానికి విద్యుత్తు కోత కూడా తోడవుతుంది ఏది ఏమైనప్పటికీ ప్రజలు ఈ ఎండ తీవ్రతను తట్టుకునేందుకు శతధా ప్రయత్నిస్తున్నారు వ్యాపారస్తులు కూడా సీజనల్గా పరిస్థితులను అనుకూలంగా వ్యాపారాలు సాగిస్తారు కర్బూజా కాయల లలో ఎక్కువ నీటి శాతం ఉండడం వల్ల దాహం తీర్చే సాధనంగా ఉపయోగపడుతుంది అంతేకాకుండా ఆరోగ్యానికి కూడా సహకరిస్తుందని పెద్దలు చెబుతుంటారు సీజన్లో దొరికే పండ్లను ఆయా సీజన్లలో తీసుకున్నట్లయితే ఆరోగ్యం బాగుంటుందని అందుచేత ఏ సమయంలో దొరికే పండ్లను ఆ సమయంలో ప్రజలు తింటూ ఉంటారు ప్రస్తుతం వేసవి కాలంలో వచ్చే ఈ కర్బూజ కాయలు ప్రజలకు దాహార్తిని తీర్చడమే కాకుండా ఆరోగ్యపరంగా సహకరిస్తుంది రైతులు వేసవి సమయానికి కాయల వచ్చే విధంగా ఈ పంటను సాగు చేస్తారు.

# సీజీటీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**ఉదయగిరిమేజర్ న్యూస్.**మండలంలోని గండిపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ప్రతిగురువారం జరనిగే అడల్ట్ బీసీజీ టీకాల కార్యక్రమాన్ని 18ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసు కోవా లని మండల వైద్యాధికారిణి ఎం.శివకల్పన పేర్కొన్నారు. ఆమె గురువారం పట్టణంలోని ఇందిరానగర్ కాలనీ ప్రాంతంలో నిర్వహిస్తున్న బీసీజీ టీకాల కార్య క్రమాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షయ వ్యాధి సోకకుండా ముందస్తుగా ఈటీకాను వేయడం జరుగుతున్నదన్నారు. ఐదేళ్ల క్రితం క్షయవ్యాధిసోకి తగ్గిన రోగులకు, వారి కుటుంబ సభ్యులకు, దగ్గరసంబందాలు వున్నవారికి, పొగత్రాగేవారికి మధుమేహం వున్నవారు, బిఎంఐ18 కన్నా తక్కువవుండేవారికి క్రమపద్దతిలో టీకాలు ఉచింతగా వేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయ సిబ్బంది ధ్వార ఇంటి వద్దేనే పించన్లు పింపిణి చేయాలి

### ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు



**జలదంకి,మేజర్ న్యూస్ :-** వృద్దులు దివ్యాంగులు సామాజిక భద్రత పించన్దారుల పించన్ బ్యాంకు ఖాతాల్లో జమచేయవద్దని గ్రామ సచివాలయం ఉద్యోగుల ద్వారా పంపిణీ చేయాలని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు పేర్కొన్నారు. మే నేల వృద్దుల దివ్యాంగులు పించన్లు బ్యాంకు ఖాతాలో వేయటం వల్లన సామాజిక భద్రత పించన్ దారులు కష్ఠాలు తప్పలేదని బ్యాంకు ఖాతాల్లో పించన్ జమచేయగానే కట్ అయ్యాయని అన్నారు. మైనస్ బ్యాలెన్స్ ఉన్న ఖాతాల్లో జమచేయటం వల్ల బ్యాంకు ఖాతాకు అదార్ అనుసందానం కాకపోవటం ఈకెవైసి చేయకపోవటం చాలా కాలంగా బ్యాంకు లావాదేవిలు లేకపోవడంతో బ్యాంకు చ్షుట్టు తిరిగి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. చేతికి వస్తుందనుకున్న సోమ్ములో కొంత భాగం బ్యాంకు చార్జీల ర్షుపంలో కట్ కావడంతో లబ్దిదారులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. బ్యాంకు నుండి కొంత మంది పించన్ పోందలేన్నారు. ప్రభుత్వం ఎలక్షన్ కమీషన్ ముఖేష్ కుమార్ మీనా, ఏపి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి జవహర్ రెడ్డి  జ్జున్ 1 తేదిన పించన్ బ్యాంకు లో జమచేయకుండ వృద్దులు దివ్యాంగులు సామాజిక భద్రత పించన్ దారులు పీంచన్  ఇంటి వద్దకు వెళ్ళి గ్రామ సచివాలయం ఉద్యోగులు ద్వారా  పించన్ అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘనంగా పాండురంగ స్వామి పారువేట ఉత్సవం



**సీతారామపురం మేజర్ న్యూస్**సీతారాంపురం పంచాయతీ పరిధిలోని నారాయణమ్మపేట గ్రామ సమీపంలో వెలసిన పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాల చివరి రోజు సందర్భంగా పారువేట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.మండలంలోని పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు చేరుకుని పారువేట తిలకించి స్వామివారి ఊరేగింపులో పాల్గొని ఉత్సవాలు జయప్రదం చేశారు. భజన కార్యక్రమాలు భక్తులను కనువిందు చేసేయి.పారువేట్ల భాగంగా కుందేలును స్వామి చెరువులో వదిలి భక్తులంతా కుందేలు పట్టుకోవడం ఆహ్లాదకరంగా ఉంటుంది

## ముగిసిన శ్రీసీతారాముల ఉత్సవాలు.

**ఉదయగిరి మేజర్ న్యూస్.**మండలంలోని ఆర్లపడియ పంచాయితీ పప్పులవారిపల్లె గ్రామంలో మంగళవారం నుండి జరుగుతున్న శ్రీకోదండ రామస్వామి ఉత్సవాలు గురువారం వైభవంగా ముగిశాయి.ఈసందర్భంగా ఆలయ అర్చకులు ఎల్.వి.ప్రసాద్ శర్మ శ్రీసీ తారాముల ఉత్సవ విగ్రహాలకు విశేషపూజలు నిర్వహించి వసంతోత్సవకార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రత్యేకవాహనంలో గ్రామోత్సవంగా దేవదేవరులు పారువేటకు బయలుదేరారు, లంకా దహనం తో ఉత్సవాలకు ముగింపు పలికారు. భక్తులు ఉత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కావలి నియోజకవర్గం

### రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ గాయాలు ఒకరి పరిస్థితి విషమం.



**బోగోలు మేజర్ న్యూస్:**-బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ లోని బి,ఎం,ఆర్ వాటర్ ప్లాంట్ వద్ద గురువారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అతివేగంగా ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది 108 సహాయంతో క్షతగాత్రులను కావలి వైద్యశాలకు తరలించారు. గాయపడిన వ్యక్తులు బోగోలు మండలం తిప్ప గ్రామానికి చెందిన యువకులుగా సమాచారం. అతివేగమే ఈ ప్రమాదానికి కారణం అంటున్న స్థానికులు.

### మే 27వ తేదీ నుండి పాలిటెక్నిక్ ప్రవేశాల ప్రక్రియ(కౌన్సిలింగ్ )ప్రారంభం.

**కావలి మేజర్ న్యూస్:** పాలిటెక్నిక్ ప్రవేశాలకు సంబంధించి 2024-25 విద్యాసంవత్సరా నికి గాను షేడ్యూలును విడుదల చేసారని కావలిగవర్నమెంట్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. సుశీల్ కుమార్ ప్రియ ఈ సందర్భంగా తెలిపారు. ఈ మేరకు వివరాలను అందిస్తూ మే 24వ తేదీ శుక్రవారం నుండి జూన్ 2 వ తేదీ ఆదివారం వరకు పది రోజుల పాటు విద్యార్ధులు అన్ లైన్ ప్రాసెసింగ్ కోసం చెల్లించవలసి ఫీజు ఉంటుందన్నారు. ధృవ పత్రాల పరశీలనను మే 27 సోమవారం నుండి జూన్ 3 సోమవారం వరకు 8 రోజులు పాటు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆప్షన్ల నమోదు కోసం మే 31వ తేదీన నుండి జూన్ 5 తేదీ వరకు సమయం కేటాయించామని, ఆప్షన్లలో మార్పుకు జూన్ 5 వ తేదీ నిర్దేశించామన్నారు. సీటు ఎలాట్ మెంట్ కు జూన్ 7 తేదీ నిర్ధేశించగా, జూన్ 10వ తేదీ నుండి 14వ తేదీ వరకు ఆన్ లైన్ విధానంలో విద్యార్ధులు సెల్ఫ్ జాయినింగ్ అయ్యి, కళాశాలలలో రిపోర్టు చేయవలసి ఉంటుందని వివరించారు. జూన్ 10 తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా పాలిటెక్నిక్ క్లాసులు ప్రారంభం అవుతాయని వివరించారు.

వివరములకు అన్నీ https://appolycet.nic.in% లో దొరుకును.విద్యార్ధులు కౌన్సిలింగ్ కొరకు ఆన్లైన్ లో చెల్లించవలసిన రుసుముOC/BC: రు.700/-SC/ST: రు.250/- పాలిటెక్నిక్ కళాశాల ప్రవేశాల కొరకు జరుగు ఆన్లైన్ వెబ్ కౌన్సిలింగ్ ను గవర్నమెంట్ పాలిటెక్నిక్ కావలి, రుద్రకోట నందు పైన తెలుపబడిన తేదీలలో జరుపబడునని కావలి గవర్నమెంట్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్. ఏ.సుశీల్ కుమార్ ప్రియ ఒక ప్రకటనలో తెలియజేశారు., ఈ అవకాశాన్ని ఆ పరిసర ప్రాంత విద్యార్ధులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మిగతా వివరాల కోసం క్రింది నంబర్లను 9949022772, 9642255592,9440707944 సంప్రదించండి అని తెలిపారు.

# కావ్య ఆదేశాల మేరకు బాధితులను పరామర్శించిన తిరువీధి ప్రసాదు.



**కావలి మేజన్ న్యూస్:**కావలి రూరల్ మండలం సర్వాయిపాలెం పంచాయితీ మాతిసువారిపాలెంలో గత మూడు రోజుల నుండి ప్రజలు తీవ్ర అస్వస్థకు గురవుతున్నారు.నీళ్ల విరోచనాలుతో పదుల సంఖ్యలో గ్రామస్తులు కావలి,నెల్లూరులో ప్రవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న కావలి టిడిపి, జనసేన బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి హుటాహుటిన టిడిపి నాయకులను అప్రమత్తం చేసి మాతినవారిపాలెం ప్రజలకు అండగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. పలు వైద్యశాలల్లో చికిత్స పొందుతున్న మాతినివారిపాలెం గ్రామస్తులను టిడిపి నాయకులు పరామర్శించి వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ నాయకులు తిరువీధి ప్రసాదు ,వెంకయ్య మాట్లాడుతూ, గ్రామంలో పైప్లైన్లు పూర్తిగా దెబ్బ తినడం పేడ దిబ్బల నుండి నీరు కలుషితం అవడంతో నీరు కలుషితమైందని గ్రామస్తులు ఆవేదన తమ ఆవేదం వ్యక్తం చేస్తున్నారని. సచివాలయం సిబ్బందికి అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినప్పటికి పెడచెవిన పెట్టారని, నేడు మూల్యం చెల్లించుకునే భారీ పరిస్థితి వారు తీసుకుని వచ్చారని. అత్యవసర పరిస్థితి నేపథ్యంలో గ్రామంలో రెండు రోజుల నుండి వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఇకనైనా ప్రభుత్వం ఆ గ్రామాన్ని పట్టించుకుని సరైన వైద్యం బాధితులకు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు.

# సిమెంటురోడ్లు నిర్మాణం -సైడుకాలువలు

### -దుర్గంధం మద్య జీవనం

**ఆత్మకూరు,మేజర్న్యూస్:** స్వచ్చత .. పరిశుభ్రత... వ్యక్తిగత,పరిసరాల పరిశుభ్రత.... స్వచ్ఛభారత్..... మన ఊరు-మనపరిశుభ్రత..... తదితర అనేకానేక కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతున్నా, ప్రభుత్వం ప్రజల కనీసవసతుల కల్పనకు వివిద రకాలుగా నిధులు వెచ్చిస్తున్నా, ఎస్సీ, ఎస్టీల ప్రాంతాల్లో పనులకోసం ప్రత్యేక నిధులిచ్చే పథకాలు ప్రవేశపెడుతున్నా ఆత్మకూరుకు కూతవేటు దూరంలో ఉన్న నువ్వురుపాడు అరుంధతీయ కాలనీ మాత్రం కనీసవసతులకు నోచుకోవడంలేదు. ఆ కాలనీవాసుల ఆవేదన అంతాఇంతా కాదు. నాయకులు, అధికారులు తమ కాలనీ పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారా, వివక్ష చూపుతున్నారా అర్థం కావడం లేదని అంతర్మథనంతో కుమిలిపోతూ ఆరేళ్లపాటు అరిచిగీపెట్టగా ఎట్టకేలకు సిమెంటురోడ్లు నిర్మించారు. అయితే సైడుకాలువలు నిర్మించనందున కాలనీలో ఆరోగ్యపరిస్థితి మాత్రం యధాతథంగా ఉంది. రోడ్లు, సైడు కాలువలు లేక నానా అవస్థలు పడుతున్నామని చెబుతుండేవారు నేడు సైడుకాలువలు కావాలంటున్నారు. దాదాపు40కుటుంబాల దళితులు దశాబ్దాల తరబడి నివాసాలుంటున్న ఈకాలనీలో ఒకటి మాత్రం సిమెంటు రోడ్లు నిర్మించగా మిగతా అన్నీ నిలువు, అడ్డ రోడ్లన్నీ మట్టిరోడ్లే కావడంతో నాలుగు చినుకులు పడినా అడుగుపెట్టలేని పరిస్థితి, అంచులో రాళ్ళు వేసుకొని నడుస్తూ అగచాట్లు పడుతుండేవారు. సైడు కాలువలు లేనందున వారే రోడ్ల అంచున కాలువలు తీసుకోగా మురుగునీరు ఆకాలువల్లో నిల్వ ఉంటూ దుర్గంధం వెదజల్లుతుంటాయి. ఈకాలనీకి రెండు వైపుల పంటకాలువలు, మరో రెండు వైపుల పంటపొలాలు ఉన్నందున ఈ సైడు కాలువల్లో మురుగు నీరు వెలుపలికి వెళ్ళే పరిస్థితి లేక ఎక్కడిక్కడే నిల్వ ఉంటూ అత్యంత దుర్గంధభరితంగా ఉంటున్నాయి. దాంతో వారంతా అనారోగ్యకర వాతావరణంలో నివాసాలుంటూ కాలం గడుపుతున్నారు. ఒక నెలకాదు, ఒక సంవత్సరం కాదు, దశాబ్ధాలతరబడి వారు తమ గోడును అధికారులకు, నాయకులకు విన్పించేలా అరిచిగీపెడుతుండేవారు. ఎన్నికల సమయాల్లో మాత్రం వారంతా దయనీయమైన పరిస్థితిని నాయకులకు విన్నవించడం, వారు హామీలిచ్చి వెళ్ళడం, ఆమాటే మరువడం పరిపాటిగా మారింది. ఈకాలనీలో పైడుకాలువల్లో నీరు వెలుపలికి



వెళ్ళే పరిస్థితి లేక దోమలు అధికంగా ఉంటాయని, నాలుగేళ్ళ క్రితం ఆరేడు మందికి డెంగ్యు సోకగా చెన్నై, నెల్లూరు ప్రాంతాల్లో అధికవ్యయంతో నయం చేయించుకున్నామని, కూలీనాలీ ద్వారా జీవనం చేసుకుంటున్న పేదలమైన తమగోడును వివిద శాఖల అధికారులకు అప్పట్లో విన్నవించినా ఒక్కరుకూడా తమ కాలనీలో అడుగుకూడా పెట్టలేదని వారు ఆవేదనతో వివరించారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి తమ గోడు ఆలపించి కాలనీలో దయనీయంగా ఉన్న పరిస్థితిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతూనేఉండగా ఆరేడునెలల క్రితం కక్షను వీడారో,వివక్షను విడనాడారో కానీ సిమెంటు రోడ్లు నిర్మించారు. అయితే సైడుకాలువలు నిర్మించనందున రోడ్లకిరువైపులా బురదనీరు,మురుగునీటి బెడద తప్పడంలేదు. దోమల బెడద తీవ్రంగానే ఉంది. అనారోగ్యకర వాతావరణం కొనసాగుతోంది. ఉన్నతాధికారులు స్పందించి సైడుకాలువలు నిర్మించాలని, ఆకాలువలద్వారా నీరు వెలుపలికి వేళ్ళేలా ఏర్పాటు చేయాలని వారంతా కోరుతున్నారు.

### ప్రత్యేక అవసరాలు గల విద్యార్ధుల గుర్తింపు సర్వే

**ఉదయగిరిమేజర్ న్యూస్.**మండలంలో 2024-25 విద్యాసంవత్సరానికి సంబందించి ప్రత్యే అవసరాలుకలిగిన విద్యార్ధుల గుర్తింపు సర్వే గురువారం మండలంలో భవితకేంద్ర ఐఆర్పీలు శివనందిని, సుభాస్ చంద్రబోస్లు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఏపీడిఉషారాణి ఆదేశాలమేరకు సచివాలయాల పరిధిలో సర్వే నిర్వహిస్తున్నా మన్నారు. సరేలలో గుర్తించిన విద్యార్ధులను భవిత కేంద్రాల్లో ప్రవేశం కల్పిస్తామన్నారు. 21 రకాల వైకల్యాలు వున్న విద్యార్ధుల గుర్తింపు జరుగుతుందన్నారు. భవితా కేంద్రానికి పచ్చే విద్యార్ధులకు ట్రాన్స్పోర్టు అలవెన్స్, బాలికలకు స్టైఫండ్, నడువ లేని విద్యార్ధులకు ఎస్కార్ట్ అలవెన్స్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అవసరమైన దివ్యాంగ విద్యార్ధులకు ఉపకరాణాలు అందిస్తామన్నారు.మంచానికే పరిమితమైన దివ్యాంగ విద్యార్ధులకు ప్రతి శనివారం ఇంటివద్దే విద్య అందిచడం జరుగుతుందన్నారు. వారికి హెూమ్ అలవెన్సు ఇస్తారన్నారు.

### ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**ఉదయగిరిమేజర్ న్యూస్.**స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో శుక్రవారం నుండి ఈనెల30వ తేదీవరకు ఇంటర్మీ డియట్ సప్లమెంటరీ పరీక్షలకు విద్యార్ధులకు అవసరమైన అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పరిక్షా కేంద్ర ఛీఫ్ సూపర్నెంట్ ఎం.వాసుబాబు గురువారం విలేకర్లకు తెలిపారు. ఈపరిక్షా కేంద్రంలో 144మంది విద్యార్ధులు పరీక్షలు వ్రాయనున్నారన్నారు. ఉదయం ప్రథమ, మధ్యాహ్నం ద్వితీయ సంవత్సర పరీక్షలు జరుగుతాయన్నారు.ఐదు గదులను కేటాయించి సీసీ కెమెరాలు ఏర్పాటుచేశామన్నారు.నిఘా నీడలో ఈపరీక్షలు జరుపుతున్నామన్నారు. విద్యార్ధులు గంటముందుగా పరిక్షాకేంద్రానికి చేరుకోవాలన్నారు.

# సర్వేపల్లి నియోజకవర్గం

## విశాలాక్షి అమ్మవారికి కుంకుమ పూజలు



పొదలకూరు మేజర్ న్యూస్..మండలంలోని తాటిపర్తి గ్రామంలో పౌర్ణమి ని పురస్కరించుకుని స్థానిక శ్రీశివశక్తి క్షేత్రంలో విశ్వేశ్వర సమేత విశాలాక్షి అమ్మవారికి లలితాసహస్రనామ కుంకుమార్చను గురువారం నిర్వహించారు. ఈ కుంకుమార్చనలో అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొని శాస్త్రోక్తంగా అర్చకులు ఉయ్యాల వేణు చేతుల మీదుగా పూజలు జరిపించి, అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం శివశక్తి క్షేత్రం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉభయకర్తలుగా చిన్మయరెడ్డి, లక్ష్మీ దంపతులు వ్యవహరించారు.

## వచ్చేది వైకాపా ప్రభుత్వమే.



ముత్తుకూరు మే 23 (మేజర్ న్యూస్) సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ముసునూరు వారి పాలెం గ్రామ సర్పంచ్ మునుకూరు జనార్దన్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన తన నివాస నందు మాట్లాడారు. రాష్ట్రంలో భారీ మెజార్టీతో వైసిపి గెలుస్తుందని జోస్యం చెప్పడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన పట్ల ప్రజలు ఓట్లు వేశారని ఆయన పేర్కొన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఖచ్చితంగా వైసిపి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కి నాంది పలుకుతాయని సర్పంచ్ మునుకూరు అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు జగనన్న విద్యా కానుక పుస్తకాలుసిద్ధం.



ముత్తుకూరు, మే 23 (మేజర్ న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలకు ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి జగనన్న విద్యా కానుక కింద నోట్ బుక్స్ సరఫరా చేసింది. ఈ విషయాన్ని గురువారం మండల విద్యాశాఖ మీడియా తెలిపింది. ఈ నేపథ్యంలో అన్ని పాఠశాలలకు సరఫరా చేయవలసిన ఈ బుక్స్ ను తరగతుల వారీగా సర్దుబాటు చేశారు. మండల విద్యాశాఖ సిబ్బంది ఈ ప్రక్రియ చేపట్టారు. శుక్రవారం రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంలో ముందస్తుగా విద్యాశాఖ జాగ్రత్త పడింది. సుమారు 25 వేల నోటుబుక్స్ వచ్చినట్లు విద్యాశాఖ తెలిపింది

# ఒకటని పది అనిపించుకోవడం సోమిరెడ్డికి అలవాటే : వైసీపీ నాయకులు

తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్: తోటపల్లి గూడూరు మండల పరిధిలోని కోవెరపాలెం గ్రామం లో వైసిపి నాయకులు గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు తలమంచి సురేంద్రబాబు, వైసీపీ మండల అధ్యక్షులు ఉప్పల శంకరయ్య గౌడ్ మాట్లాడుతూ బెంగళూరులో జరిగిన రేవ్ పార్టీలో మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు అని చౌకబారు ఆరోపణలు చేస్తున్నారని వారు విమర్శించారు. నువ్వు నిజాయితీపరుడవైతే అయితే నువ్వు చేసిన సవాల్ ను స్వీకరించి మా నాయకుడు వచ్చాడని నువ్వు ఎక్కడో దాక్కొని ఇటువంటి సవాళ్లు చేయడం తగదని హితవు పలికారు. నువ్వు నిజాయితీపరుడవైతే నువ్వు చెప్పిన రక్త నమూనా పరీక్షకుకు సిద్ధమేనా అని సవాలు విసిరారు. నువ్వు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ధాన్యం రేట్లు ఎలా ఉన్నాయో ఇప్పుడు ఎలా ఉన్నాయో తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. ఇకనైనా చోటా నాయకులతో మాట్లాడించడం మానుకోవాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్ కరేశ్వర స్వామి ఆలయ చైర్మన్ మన్నెం చిరంజీవి గౌడ్, సహకార బ్యాంక్ నెంబర్ తిరువళ్లూరు ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.



## వ్యక్తిగత దూషణలు చేస్తే సహించేది లేదు : టిడిపి నాయకులు



తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్ :సర్వేపల్లి నియోజకవర్గం తోటపల్లి గూడూరు మండలంలో గురువారం టిడిపి తిరుపతి పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి సీనియర్ టిడిపి నేత కావల్ రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు ప్రధానంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రికాకాని గోవర్ధన రెడ్డి మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పై చేసిన వ్యక్తిగత దూషణలను తీవ్రంగా ఖండించారు. బెంగళూరులో జరిగిన రేవ్ పార్టీలో మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఎమ్మెల్యే స్టిక్కర్ పై సోమిరెడ్డి ఆరోపణలు చేశాడని వాటికి సంబంధించిన ఆరోపణలపై మంత్రి స్పందించకుండా వ్యక్తిగత దూషణలతో కించపరుస్తూ మాట్లాడడం మంత్రికితగదని పేర్కొన్నారు. మాజీ మంత్రి సోమిరెడ్డి సమర్థత అందరికీ తెలిసిందేనని కాకానిలా దిగజారి మాట్లాడడం మంత్రి హోదాకు అప్రతిష్టని వారు పేర్కొన్నారు. మహిళా నేత మాజీ ఎంపీపీ ఇంగిలాల నిర్మలమ్మ మండల మత్స్యకార అధ్యక్షులు దండు వాసు తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గంగపట్నం సుధీర్ బాబు దళిత నాయకులు చింతా సీతారామయ్య మాట్లాడుతూ మంత్రి కాకాని వ్యక్తిగత విమర్శలపై తీవ్రంగా స్పందించి ఇటువంటి చౌకబారు మాటలు మానుకోవాలని హితవు పలికారు. జూన్ 4వ తేదీ సర్వేపల్లి నియోజకవర్గంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అధిక మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు ఈ సమావేశంలో టిడిపి ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాసులు గుడ్లూరు గోపాల్ నాయుడు చుక్కపల్లి మల్లికార్జున్ నాయుడు కంజి సాయిరాం పాముంజి దొరబాబు భక్తాని రామాంజనేయులుపాముంజి గోపి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతానికి దంపతులు బలి



తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్ : తోటపల్లి గూడూరు మండలం చిన్న చెరుకూరు గ్రామంలో విద్యుత్ ఘాతానికి గురై భార్యాభర్తలు మృతి చెందారు.

మృతుని పెద్ద కుమారుడు అన్నం రాకేష్ ఇచ్చిన సమాచారం మేరకు గౌడ కులానికి చెందిన మృతుడు అన్నం నరసయ్య వయసు 60 సంవత్సరాలు చిన్న చెరుకూరు గ్రామంలో తాడిచెట్లకు కల్లు గీసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడని నిన్న అనగా 22.05.2024 న రాత్రి పది గంటల సమయంలో మృతుడు ఒక్కడే గదిలో టేబుల్ ఫ్యాన్ పెట్టుకుని రాత్రి సమయంలో నిద్రపోతుండగా టేబుల్ ఫ్యాన్ కి ఉన్న వైరు షాక్ కొట్టడంతో నరసయ్య రాత్రి సమయంలో నే మరణించినట్లు తెలిపారు. ఉదయం 5 గంటల సమయంలో మృతురాలు అయిన అన్నం భాగ్యమ్మ వయసు 55 సంవత్సరాలు అతని భర్తను చూడటానికి వెళ్లగా ఆమెకు కూడా కరెంట్ షాక్ కొట్టడంతో ఆమె కూడా అక్కడే మృతి చెందినట్లుతెలిపారు. తర్వాత కరెంట్ షాక్ కొట్టినట్లుగా నిర్ధారించుకొని ఇంటికి ఉన్న మెయిన్ ను ఆపివేసి తోటపల్లి గూడూరు పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. తోటపల్లి గూడూరు ఎస్సై జంపానీ కుమార్ క్రైమ్ నెంబర్ 64/2024 గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉదయగిరి ఎమ్మెల్యేగా కాకర్ల విజయం తథ్యం

### టిడిపి మండల కన్వీనర్ పులుగుంట మధుమోహన్ రెడ్డి

జలదంకి, మేజర్ న్యూస్:–ఉదయగిరి ఎమ్మెల్యేగా టిడిపి అభ్యర్థి కాకర్ల సురేష్, నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ల విజయంతథ్యమని జలదంకి మండల టిడిపి కన్వీనర్ పులిగుంట మధుమోహన్ రెడ్డి తెలిపారు. గురువారం జలదింకలోని స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో కూటమి అధికారం చేపట్టబోతోందని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని అన్నారు. ఎన్నికలలో కష్టపడి పనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. జూన్ 4న జరగనున్న కౌంటింగ్‌లో కూటమి పార్టీకే సానుకూల ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు సీఎం కావడం తథ్యమన్నారు.



## అధ్వానంగా సోమశిల ప్రాజెక్టు పరిసరాలు

### -పట్టించుకోని అధికారులు





**అనంతసాగరం (మేజర్ న్యూస్)** సోమశిల జలాశయ పరిసర ప్రాంతాలు చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు, ప్లాస్టిక్ వ్యర్థాలతో దుర్భరంగా ఉన్నాయి. జలాశయాన్ని సందర్శించేందుకు నిత్యం సందర్శకులు ప్రాజెక్టుకు వస్తున్నారు. అయితే ప్రాజెక్ట్ ప్రాంతాలు అద్వానంగా ఉన్న పరిస్థితితో పర్యాటకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వ్యర్థాలను రహదారుల పైనే సందర్శకులు వేస్తూ ఉండడం, వాటిని శుభ్రం చేయడంలో ప్రాజెక్ట్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరుతో ఆవాసాలు దుర్గంధపూరితంగా మారాయి. సిమెంట్ నిర్మాణాల చెత్తకుండీలను గతంలో ఏర్పాటు చేసిన అవి మూన్నాళ్ళ ముచ్చటగానే పగిలిపోయాయి. ప్రోగు చేయబడిన చెత్తను పంచాయితీ వాహనాల ద్వారా సుదూర ప్రాంతాలకు తరలిస్తే బాగుంటుంది అన్న విషయం వస్తోంది. ఇక ప్రాజెక్టు పరిసరాల్లో పిచ్చి మొక్కలు ఇబ్బడి ముప్పడిగా దర్శనమిస్తున్నాయి. ప్రాజెక్టు అధికారులు గతంలో  మ్యాన్ మజ్దూర్ సిబ్బంది సహకారంతో వాటిని తొలగించేవారు. ప్రస్తుతం ఆ తరహా పనులను నిర్వహించేందుకు సిబ్బంది లేని పరిస్థితి. జిల్లా వరప్రసాదని, రైతాంగ జలబాండగారి  అయినా సోమశిల జలాశయం ప్రస్తుతం కార్యనిర్వహణ సాఫీగా సాగించేందుకు సిబ్బంది కొరతను ఎదురుకుంటుంది. అవుట్సోర్సింగ్ ప్రాతిపదికన అన్ని రకాల కార్యకలాపాలకు అవసరమైన అర్హత కలిగిన వ్యక్తులను నియామకం చేపట్టాలని ప్రాజెక్టు అధికారులు ఉన్నత శాఖకు పలుమార్లు లేఖలు రాసి ఉన్నారు. అయినా ఆ దిశగా చర్యలు చేపట్టిన దాఖలాలే లేవు. ఇకనైనా బహుళార్ధ సాధక ప్రాజెక్టుగా ఉన్న జలాశయానికి అన్ని రకాలుగా అవసరమైన ఏర్పాట్లు, నియామకం చేపట్టాలని సర్వత్ర కోరుతున్నారు.

## కౌంటింగ్ ఏర్పాట్లు పర్యవేక్షించిన

### జిల్లా కమిటీ సభ్యుల బృందం



**నెల్లూరు (మేజర్ న్యూస్ )**ఎన్నికల సంఘం సూచనల మేరకు, జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ అదేశముల  మేరకు సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో చివరి ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని కమిటీ అధ్యక్షుడు /117 - నెల్లూరు సిటీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్., జిల్లా కౌంటింగ్ కమిటీ సభ్యులకు సూచించారు. స్థానిక కనుపర్తిపాడులోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న ముందస్తు ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ ఐ.ఏ.యస్. తో కలిసి రిటర్నింగ్ అధికారి/కమిటీ అధ్యక్షుడు నేతృత్వంలోని కమిటీ సభ్యులంతా గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆర్.ఓ మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలనూ తీసుకోవాలని సూచించారు. కౌంటింగ్ హాళ్లలో చైర్లు, టేబుళ్ల ఏర్పాటు, ఇంటర్నెట్, కేబుల్స్, లాప్ టాప్స్, ప్రింటర్లు, స్కానర్లు, సిసి కెమెరాలు వంటి సాంకేతిక పరికరాలు, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, లైట్లు, తదితర మౌలిక సౌకర్యాలను కల్పించాలని సూచించారు. ప్రాంగణంలో తాగునీటి వసతి, పారిశుధ్య నిర్వహణ, బారికేడ్ల ఏర్పాటు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆర్.ఓ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్.డి.ఓ,మలోలా, అడిషనల్ ఎస్పీ, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ. సంపత్ కుమార్, ఈ.ఈ చంద్రయ్య, నెల్లూరు రూరల్ తహశీల్దార్, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# ఉదయగిరి కోటపై జెండాను ఎగరవేసేది ఎవరు....?

### -జగనన్న సంక్షేమ పథకాలతో మేకపాటి రాజగోపాల్ రెడ్డి

### -కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చేపట్టిన సేవలతో కాకర్ల సురేష్







**జలదంకి (మేజర్ న్యూస్ )**ఉదయగిరి ప్రాంతం చాలా ప్రాముఖ్యత కలిగిన ప్రాంతం ఈ ప్రాంతంలో ఎందరో రాజులు పరిపాలన సాగించారు. ఉదయగిరి కోటలో శ్రీకృష్ణదేవరాయలు, మహమ్మదీయులు, చోళులు, పల్లవలు , వంటి ఎందరో రాజులు ఈ కోటపై పాలన సాగించారు. అంతటి ప్రాముఖ్యత కలిగిన ఉదయగిరి కోటకు ప్రస్తుతం రాజు ఎవరు అవుతారో ఉత్కంఠ రేపుతుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బరిలోకి దించారు అదేవిధంగా తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా కాకర్ల సురేష్ ను బరిలోకి దించారు. అయితే గత ఐదు సంవత్సరాల నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు పథకాల ద్వారా అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. అదేవిధంగా ఉదయగిరి కోటలో గత 40 సంవత్సరాల నుంచి మేకపాటి కుటుంబం అనేక రకాలుగా ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ ప్రజల మండలం ను పొందుతున్న ఏకైక కుటుంబం మేకపాటి కుటుంబం ఆ కుటుంబం నుంచి ఉదయగిరి నియోజకవర్గం సమన్వయకర్తగా మేకపాటి రాజగోపాల్ రెడ్డిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నియమించారు. అప్పటినుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తూ తనదైన శైలిలో పార్టీ బలోపేతానికి కృషి చేశారు. ఆయనకు చేదోడు వాదోడుగా ఆయన తనయుడు మేకపాటి అభినవరెడ్డి తనదైన శైలిలో ఉదయగిరి నియోజకవర్గ ప్రజల హృదయాలను చోరకొన్నారు. వారు సొంత నిధులతో నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోనూ ఏ పేదవానికి ఏ కష్టం వచ్చినా వారు ముందుండి ఆ కష్టాన్ని తీరుస్తూ మేమున్నామని భరోసా అందిస్తూ వచ్చారు. దానిని గుర్తించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, మేకపాటి రాజగోపాల్ రెడ్డికి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించి బాధ్యతలు అప్పగించారు. ఈ మధ్య జరిగిన ఎన్నికల్లో తనదైన శైలిలో ప్రచారం నిర్వహించి ప్రజల మన్ననలను పొందారు. అదేవిధంగా కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి కాకర్ల సురేష్ ఉదయగిరి నియోజకవర్గం లో గత రెండు సంవత్సరాల నుంచి అలుపెరగని పోరాటం చేస్తూ నియోజకవర్గ ప్రజలకు చేదోడు వాదోడుగా నిలిచారు. నియోజకవర్గంలో ఏ పేదవానికి ఏ కష్టం వచ్చినా తాను ముందుండి ఆ కష్టాన్ని తీర్చడమే కాకుండా వారు ప్రయోజకులు అయ్యే మార్గాన్ని కూడా చూపించారు అంతేకాకుండా వింజమూరు పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసి ఐదు రూపాయలకే ప్రతి పేదవానికి పట్టెడ అన్నాన్ని పెట్టిన అన్నదాతగా కాకర్ల సురేష్ నిలిచారు. అదేవిధంగా నారా లోకేష్ బాబు స్ఫూర్తితో ఎన్టీఆర్ సంజీవిని ఆరోగ్య రథాన్ని ఏర్పాటు చేసి ఆ ఆరోగ్య రథం ద్వారా ప్రతి పల్లెలోని ప్రతి పేదవానికి ఉచితంగా వైద్యం అందించడమే కాకుండా ఉచిత మందులను కూడా పంపిణీ చేయించారు. ఆ సంజీవిని ఆరోగ్య రథం ద్వారా నియోజకవర్గంలో 29 వేల మంది నిరుపేదలకు వైద్య సేవలు అందించారు. ఇలా ఉదయగిరి నియోజకవర్గంలో పలు రకాల సేవా కార్యక్రమాలను చేపట్టిన కాకర్ల సురేష్ కు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే టికెట్ను అప్పగించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాకర్ల సురేష్ తనదైన శైలిలో ప్రచారం నిర్వహించి ప్రజల మనలను పొందారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా కాకర్ల సురేష్ ఎవరికి వారే ప్రత్యేక మేనిఫెస్టోలను ఏర్పాటు చేసుకొని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ఎవరికి వారు వ్యూహాలను రచించుకున్నారు. ఈనెల 13న జరిగినటువంటి ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు ఎవరికి ఓటు వేశారో ఎవరు గెలుస్తారో అని నియోజకవర్గంలో ఉత్కంఠ రేపుతుంది. వచ్చేనెల నాలుగవ తేదీన ఎవరి జాతకం ఏ విధంగా ఉంటుందో ఉదయగిరి కోటపై ఏ రాజు జెండా ఎగరేస్తారో వేచి చూడాల్సిందే..

# బూడిదగుంటతో.....దేవర దిబ్బ గిరిజన బ్రతుకులు బుగ్గి

### -పునరావాసం కల్పించమని వేడుకుంటున్నా...

### పట్టించుకోని ఏపీ జెన్కో.

### -తినే తిండి ,పీల్చే గాలి, అంతా బూడిదమయం.

### -గాలివాటం ఇస్తే కాలనీ అంతా బూడిదే.

### -10 సంవత్సరాలగా బూడిదలో బతుకుతున్న గిరిజన కాలనీవాసులు.





**ముత్తుకూరు ( మేజర్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థ దామోదరం సంజీవయ్య ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ కేంద్రం బూడిదగుంటమూలంగా సమీపంలోని గిరిజన గ్రామాల బతుకులు బుగ్గిపాల అవుతున్నాయి . పైన పురం గ్రామపంచాయతీ పరిధిలో దేవర దిబ్బ కాలనీ సమీపాన ఈ యాష్ పాండ్ నిర్మాణం జరిగి ఉంది. సుమారు 110 ఎకరాల్లో నిర్మితమై ఉన్న ఈ బూడిదగుంటమూలంగా కాలుష్యం పెరిగిపోయింది. మూడు దశల్లో విద్యుత్ ఉత్పత్తి సాగిస్తున్న ఏపీ జెన్కో సంస్థ బూడిదను ఈ గుంటలోకి విడుదల చేస్తుంది. మొదటిదశ 1600 మెగావాట్ల సామర్థ్యంతో విద్యుత్ ఉత్పత్తి సాగించిన ఏపీ జెన్కో దశలవారీగా విద్యుత్ ఉత్పత్తిని పెంచుకుంటూ వచ్చింది. అదే రీతిలో బూడిదగుంట నిర్మాణాన్ని కూడా పెంచింది. ఈ నేపథ్యంలో విదేశీ స్వదేశీ బొగ్గుతో విద్యుత్ ఉత్పత్తి సాగుతున్న తరుణంలో బూడిదగుంటలు నిండిపోతున్నాయి. బూడిద వల్ల సమీప గ్రామాలు కాలుష్యంతో అల్లాడిపోతున్నాయి. యాష్ పాండ్ నిర్మాణం పక్కనే ఈ బూడిద గుంట వల్ల సుమారు 100 గిరిజన కుటుంబాలు నరకం అనుభవిస్తున్నాయి. ఈ కాలనీలోకి బూడిద అంతా గాలివాటానికి వీస్తుంది. దీంతో తినే తిండి పీల్చే గాలి సర్వం బూడిద మయంగా మారిపోయింది. చిన్నపిల్లలు అనేక రోగాలకు బలవుతున్నారు.

**ప్రజావాసం కల్పించమని వేడుకుంటున్నా పట్టించుకోరు.......**

యాష్ పాండు దగ్గరనుంచి గిరిజన కాలనీ తరలించి మరోచోటకు పునరావాసం కల్పించాలని ఆ గిరిజన కుటుంబాలు గత పది సంవత్సరాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వినతి పత్రాలు ఇస్తున్న పట్టించుకునే నాధుడు లేడు. చిన్నపిల్లలు కాలుష్యం మూలంగా రోగాలకు గురవుతున్నారు. వేసవికాలంలో వారు పడుతున్న బాధలు అంతా అంతా కాదు. ఏపీ జెన్కో అధికారులకు పలుమార్లు అర్జీలు ఇచ్చినా కూడా ఇప్పటివరకు అతిగతి లేదు. బూడిద కాలుష్యంతో చర్మవ్యాధులు ఎక్కువవుతున్నాయి. రెక్కాడితే కానీ డొక్కాడని ఈ పేద గిరిజన బతుకులు అనేక రోగాలతో సతమతమవుతున్నాయి. ప్రధానంగా గజ్జి ,తామర, లాంటి వ్యాధులు వస్తున్నాయి. పునరావాసం కల్పించి మా జీవితాలు కాపాడమని గిరిజనలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ కార్యరూపం దాల్చడం లేదు. దీనికి తోడు జీవన భృతి కోల్పోయారు. ఇటీవల వారం రోజుల క్రితం స్థానిక సర్పంచ్ కావలి విజయ్ కుమార్ నేతృత్వంలో గిరిజన కుటుంబాలు రెవిన్యూ శాఖను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. పునరావాసం కల్పించాలని అదే విధంగా అప్పటివరకు ప్యాకేజీ చెల్లించాలని డిమాండ్ చేశారు. అధికారులు వినతి పత్రం తీసుకొని సమాధానం చెప్పారు తప్ప రికార్డు పరంగా అమలు కాలేదు.